# కమ్యూనిస్టులలో కలవరం

రాష్ట్రంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల పట్ల అందరికంటే సిపిఎం, సిపిఐ పార్టీలలో ఆందోళన పెరుగుతున్నట్లు కన్పడుతున్నది. వారిని మరీ అధికంగా కలిచి వేస్తున్న విషయం – ప్రజలలో చంద్రబాబు పట్ల మళ్లీ సానుభూతి వ్యక్తం అవుతుండడం. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం పరిపాలనా సంబంధంగా విఫలమైన సందర్భాలలో, వరసగా వెలికి వస్తున్న కుంభకోణాల చర్చ వచ్చిన సమయంలో సాధారణ ప్రజలు కూడా ఇదే చంద్రబాబు అయితేనా అని మాట్లాడుకోవడం చాలా ప్రమాదకర పరిణామమని వామపక్ష నేతలు భయపడుతున్నారు.

**చంద్రబాబు పట్ల ప్రజలలో మళ్లీ సానుభూతి**

ఏడాది క్రితం చంద్రబాబు నాయుడు పట్ల విపరీతమైన వైముఖ్యంతో వుండిన ప్రజలలో ఇంత త్వరగా అభిప్రాయం మార్పు రావడం అనేది వామపక్షాలకు జీర్ణం కావడం లేదు. కాంగ్రెస్ చేజేతులా తమకు దక్కిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నదని; ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుని, వారి ఆర్థిక విధానాలను నిష్టగా అమలు చేసే చంద్రబాబు వంటి వారి వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే కాక, మొత్తం దేశానికే ప్రమాదమని వామపక్షంలోని కొందరు నేతల నిశ్చితాభిప్రాయం. ఇటువంటి శక్తులు రాజకీయంగా ఎదిగితే దేశం దారితప్పి పోతుందన్నది వారి భావన. కరెంట్ ఛార్జీల పెంపకం వంటి విషయాలలో చంద్రబాబు ఎంత క్రూరంగా ప్రవర్తించిందీ అర్థం చేసుకుంటే ఆ శక్తుల వల్ల కలిగే ప్రమాదం ఏమిటో చెప్పకుండానే తెలిసి పోతుందని; చంద్రబాబు పట్ల ప్రజలలో ఇంత త్వరగా సానుకూలత వ్యక్తం కావడాన్ని తక్కువగా అంచనా వేయకూడదని; ఈ పరిణామాన్ని ఎంత సమర్థవంతంగా అడ్డుకోగలిగితే అంత మంచి జరుగుతుందని వీరు అభిప్రాయపడుతున్నారు.

అయితే రాజకీయంగా చంద్రబాబును పూర్తిగా పతనం చేయవలసిన కాంగ్రెస్ పార్టీ అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో తనను తాను నాశనం చేసుకోవడమే కాకుండా; రాజకీయ వాతావరణాన్నే భ్రష్టు పట్టిస్తుందన్నది వీరి ఆవేదన. రానున్న నాలుగేళ్లలో ఇటు తెలుగుదేశం, కాంగ్రెస్‌లు రెండింటిపై ఆధారపడకుండా తృతీయ ప్రత్యామ్నాయంగా వామపక్షాలు ఎదగాలన్నది వీరి ఆశ, ఆకాంక్ష. అయితే అది అంత సులువైన పని కాదన్న సంగతి వారికి తెలుసు. తమ కార్యకర్తల బలాన్ని, సిద్ధాంత పరమైన ప్రయోజనాలను సమర్థవంతంగా వాడుకుని, ఆ రెండు పార్టీలను నిరోధించగల కొత్త కూటమిని ఏర్పాటు చేయక తప్పదని; రేపటి ఎన్నికలలో ఈ రెండు పార్టీలతో పొత్తు అనేది వుండకూడదని వీరు తలపోస్తున్నారు.

రేపటి మునిసిపల్ ఎన్నికలలోనే ఈ ప్రయోగాన్ని అమలు చేయాలన్నది వీరి

తొరవ 6వ పేజీలో




# చంద్రబాబును ఎదుర్కోను లీకుల వ్యూహం!

తమ మంత్రులు చేసే తప్పులను ఎప్పటికప్పుడు వెలికి తీసి, భూతద్దంలో చూపి, ప్రజలలో ప్రభుత్వం పట్ల ఏహ్య భావాన్ని సృష్టిస్తున్న తెలుగుదేశం వ్యూహాన్ని నిరోధించడం కోసం కాంగ్రెస్ వ్యూహకర్తలు ఒక కొత్త పద్ధతి కనిపెట్టారు. తమ మీద ఎప్పుడు ఏ చిన్న ఆరోపణ చేసినా, వెంటనే తెలుగుదేశం తొమ్మిదేళ్ల పాలనలో దానికి పోలిక కల్గిన ఒక ఉదంతాన్ని వెలికి తీసి త్రిప్పి కొట్టడం ఈ కొత్త వ్యూహం సారాంశం. తొమ్మిదేళ్ల తెలుగుదేశం పాలనలో కూడా లెక్కలేనన్ని పాలనా పరమైన లోపాలు జరిగి వున్నాయి. వాటి మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు విమర్శలు చేసి వున్నది కూడా. అయితే వాటిని జనం పూర్తిగా మర్చిపోయారు. వాటన్నిటినీ వెలికి తీసి, వాటికి సంబంధించిన సమాచారమంతా దగ్గర పెట్టుకుని, తెలుగుదేశం నేతలు తమ మీద విమర్శలు చేసినప్పు

**దేశం వాగుడుకు విరుగుడు మంత్రం**

డల్లా ఒకటొకటిగా వాటిని పత్రికలకు లీక్ చేసే బాధ్యతను ప్రభుత్వ సలహాదారు సోమయాజులకు అప్పచెప్పారు ముఖ్యమంత్రి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్నప్పుడు తెలుగుదేశం తప్పులు వెతికి, విమర్శలు చేయడానికి రాజశేఖరరెడ్డికి నోట్స్ వ్రాసి పెట్టింది సోమయాజులే కావడం గమనార్హం. అందువల్ల ఆయన దగ్గర ఆనాటి సమాచారం మొత్తం వుంటుందని; దాన్ని సక్రమంగా వాడితే తెలుగుదేశం నోరు మూయించవచ్చునని కాంగ్రెస్ వ్యూహకర్తలు తలపోస్తున్నారు.

వోక్స్ వ్యాగన్ కుంభకోణంలో తెలుగుదేశం నిర్వహించిన కీలక పాత్ర వీరిలో ఈ ఆలోచన రేకెత్తించింది. ప్రభుత్వం కలదెలుసుకునే లోపలే తెలుగుదేశం నాయకులు ఇటు హైదరాబాదు నుంచి, అటు ఢిల్లీ నుంచి కూడా రకరకాల డాక్యు

తొరవ 6వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పంచాయతీరాజ్ శాఖ - నెల్లూరు

## పంచాయతీరాజ్ భవన సముదాయము

అంచనా విలువ రూ.50.00 లక్షలు

శంకుస్థాపన తేది : 27-7-2005, సమయం : 7 P.M.

**శంకుస్థాపకులు**



గౌ॥ డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

**ముఖ్య అతిథులు**



శ్రీమతి పనబాక లక్ష్మి గారు
కేంద్ర ఆరోగ్య మరియు
కుటుంబ సంక్షేమ శాఖ సహాయమాత్యులు



శ్రీ శత్రుచర్ల విజయరామరాజు గారు
ఆం. ప్ర. రాష్ట్ర అటవీ శాఖామాత్యులు మరియు
జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు
ఆం.ప్ర. రాష్ట్ర పాఠశాల విద్య మరియు
స్త్రీ శిశు సంక్షేమ శాఖామాత్యులు



**సభాధ్యక్షులు**
శ్రీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ గారు
ఛేర్మన్, జిల్లా పరిషత్, నెల్లూరు

**గౌరవ అతిథులు**

శ్రీ మేకపాటి చంద్రశేఖరరెడ్డి గారు
శాసనసభ్యులు, ఉదయగిరి

శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారు
శాసనసభ్యులు, కావలి

శ్రీ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి గారు
శాసనసభ్యులు, అల్లూరు

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారు
శాసనసభ్యులు, కోవూరు

శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు గారు
శాసనసభ్యులు, ఆత్మకూరు

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు
శాసనసభ్యులు, రాపూరు

శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
శాసనసభ్యులు, నెల్లూరు

శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి గారు
శాసనసభ్యులు, సర్వేపల్లి

శ్రీ పత్రా ప్రకాశరావు గారు
శాసనసభ్యులు, గూడూరు

శ్రీ నెలవల సుబ్రహ్మణ్యం గారు
శాసనసభ్యులు, సూళ్లూరుపేట

శ్రీ యం. రవిచంద్ర గారు, ఐఎఎస్
కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, నెల్లూరు

శ్రీ చిట్టమూరు పద్మనాభరెడ్డి గారు
వైస్ ఛేర్మన్, జిల్లా పరిషత్, నెల్లూరు

శ్రీ పి.ఆనంద్
డి.పి.ఓ., నెల్లూరు

శ్రీ వి.శ్రీరాములు, బి.ఇ.,
ఇ.ఇ. పంచాయతీరాజ్, నెల్లూరు

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు, బి.ఇ.,
ఎస్.ఇ. పంచాయతీరాజ్, నెల్లూరు

శ్రీ సి.హెచ్.పెంచలరెడ్డి
సి.ఇ.ఓ., జిల్లాపరిషత్, నెల్లూరు

శ్రీ ఎల్.సుబ్బరాయులు, బి.యస్.సి. (అగ్రి)
డిప్యూటీ సి.ఇ.ఓ., నెల్లూరు

# సంస్మరణ



మా ఇంటి దీపం, మా కంటి వెలుగు,
పరోపకారం కోసం ప్రతి నిత్యం తపించే మానవతావాది,
మా జీవితాలకు దిశా నిర్దేశం చేసిన

## శ్రీ మేకపాటి వెంకురెడ్డి గారు

స్వర్గస్తులై తే3-8-2005నాటికి ఏడాది గడుస్తుంది. మరువలేని మీ స్మృతులను నెమరువేసుకొంటూ
ప్రథమ వర్థంతి సందర్భంగా అశ్రునయనాలతో ప్రణమిల్లుతున్నాము.

**భార్య : శ్రీమతి మేకపాటి వెంకట సుబ్బమ్మ**

**బావమరిది : సన్నపురెడ్డి వెంకట సుబ్బారెడ్డి - శ్రీమతి సరస్వతి**

| కుమారులు | | కోడళ్ళు |
|---|---|---|
| మేకపాటి రాజమోహన్‌రెడ్డి<br>పార్లమెంటు సభ్యులు, నర్సరావుపేట | - | శ్రీమతి మణిమంజరి |
| మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి<br>శాసనసభ్యులు, ఉదయగిరి | - | శ్రీమతి తులసి |
| మేకపాటి రాజగోపాల్‌రెడ్డి<br>కె.యం.సి. కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ | - | శ్రీమతి శ్రీదేవి |
| **అల్లుళ్ళు** | | **కుమార్తెలు** |
| బిజవేముల వెంకట సుబ్బారెడ్డి | - | శ్రీమతి సరోజనమ్మ |
| కేసరి సుధాకర్‌రెడ్డి | - | శ్రీమతి వరలక్ష్మి |

| మనుమలు | | |
|---|---|---|
| మేకపాటి గౌతమ్‌రెడ్డి | - | శ్రీమతి శ్రీకీర్తి |
| మేకపాటి విక్రమ్‌రెడ్డి | - | శ్రీమతి వైష్ణవి |
| మేకపాటి పృథ్వీకుమార్‌రెడ్డి | - | శ్రీమతి రచిత |
| ఆదాల వంశీకృష్ణ | - | శ్రీమతి లక్ష్మీరచన<br>(మనుమరాలు) |
| చి॥ మేకపాటి అభినవ్‌రెడ్డి | - | - |
| చి॥ మేకపాటి అభిషేక్‌రెడ్డి | - | - |
| బిజవేముల సురేంద్రనాథ్‌రెడ్డి | - | శ్రీమతి నీరజ |
| బిజవేముల రవీంద్రనాథ్‌రెడ్డి | - | శ్రీమతి నందిని |
| బిజవేముల జితేంద్రనాథ్‌రెడ్డి | - | శ్రీమతి కుసుమ |
| చి॥ కేసరి హర్షవర్ధన్‌రెడ్డి | | |
| దండు అమరనాథ్‌రెడ్డి | - | శ్రీమతి శిల్ప<br>(మనుమరాలు) |

**మునిమనుమరాలు**
చి॥ అనన్య

**మునిమనుమడు**
చి॥ శ్రీకృష్ణార్జునరెడ్డి

## హోం శాఖ

### మొదటి పేజీ తరువాయి

ఆయన బాధ పడుతున్నారు. నక్సలైట్ల విషయం ఒక్కటే కాదు; డిఎస్పీ స్థాయి బదలీలలో కూడా తనకు మాట మాత్రం చెప్పకుండా నిర్ణయాలు జరిగి పోతున్నాయన్నది ఆయన బాధ. కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి హైదరాబాద్‌కు వచ్చినప్పుడు, ఆయన సమక్షంలో తన ఆవేదన అంతా వెళ్ళగక్కారాయన. ఢిల్లీ స్థాయిలో పలుకుబడి వాడి తన శాఖ మార్పించమని కూడా కోరినట్లు తెలుస్తున్నది.

నక్సల్స్ విషయంలో అంత దూకుడుగా వెళ్లడం తనకు ఇష్టం లేదని అందరితో చెప్తున్నారు జానారెడ్డి గారు. తాను విద్యార్థి దశ నుంచి వామపక్ష భావనలు కల్గిన వాడినని; విప్లవోద్యమాలను సాంఘిక దృక్పథంతో చూసి, పరిష్కరించవలసిందే తప్ప, శాంతి భద్రతల సమస్యగా పరిగణించి అణిచివేయ చూడడం సమంజసం కాదన్నది తన అభిమతమని ఆయన చెప్తున్నారు. ఇది నిజంగా మనసులో నుంచి వచ్చిన మాటో, లేక నక్సల్స్ తనపై కక్ష పెంచుకుంటారన్న భయమో అర్థం కావడం లేదు.

## అడ్డదారులు

### మొదటి పేజీ తరువాయి

రని భావించే ఈ ప్రకటన చేసినట్లున్నారాయన.

మరొక ప్రక్క తెలుగుదేశం కూడా ఎన్నికల పట్ల అంత ఉత్సాహంగా ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీలోని సంశయాన్ని సంకోచాన్ని చూసి కూడా వారు ఉత్సాహం తెచ్చుకోలేక పోతున్నారు. పట్టణాల స్థాయిలోపార్టీ నేతలు, మాజీ శాసన సభ్యులు ఈ ఒకటిన్నర ఏడాదిగా ప్రజలకు దూరమై పోవడమే అందుకు కారణం. ఎన్నికలలో ఓడిన నాటి నుంచి కొందరు మాజీ శాసనసభ్యులు కన్పించకుండా పోయారు. ఓటమి పరాభవాన్ని జీర్ణించుకోలేక ప్రవాసంలోకి వెళ్లిపోయారు. వారం దరిలో పునరుత్తేజం కల్పించడం జరిగే పనేనా అన్నది వారి భయానికి కారణంగా కన్పిస్తున్నది. కొన్ని మునిసిపాల్టీలలో వార్డులకు అభ్యర్థులను వెతకడం కూడా తెలుగుదేశం పార్టీకి కష్టంగా వున్నదని చెప్తున్నారు. తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో ఈ సమస్య అధికంగా వుంది వారికి. అనంతపూరు, కర్నూలు జిల్లాలలో పార్టీ బరువు మోసే నాయకుడే కన్పించకుండా పోతున్నాడు.






## శ్రద్ధాంజలి

మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే జ్యోతి
మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు
మా తండ్రి **కీ॥శే॥ మాగుంట రాఘవరెడ్డి** గారు.
ఆ మహనీయుని **28వ వర్థంతి** సందర్భంగా
తేది : 1-8-2005 సోమవారం నెల్లూరు రంగనాయకులపేటలోని
శ్రీ రాఘవ కళ్యాణ మండపం నందు పేదలకు **అన్నదానం** జరుపబడును.
**వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి**

**మాగుంట సుధాకర్‌రెడ్డి**
**మాగుంట శ్రీనివాసులురెడ్డి, M.P.,**

**మనుమడు :**
**మాగుంట విజయారెడ్డి**